క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం

కలెక్టర్ రాహుల్‌రాజ్



క్యారమ్ ఆడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్‌జోన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రెండు రోజులుగా ప్రభుత్వ ఉద్యోగులకు చెస్, క్యారమ్, బాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నారు. కాగా కలెక్టర్ పోటీలను సందర్శించారు. క్యారం ఆడీ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు రోజులుగా పోటీల్లో 190 మంది ఉద్యోగులు పాల్గొన్నారని చెప్పారు. కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



క్రీడాకారులతో ఉపాధ్యాయులు

పెద్దశంకరంపేట(మెదక్): స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. బుధవారం బాలికల ఉన్నత పాఠశాలతో పాటు ఆయా పాఠశాలలను ఎంఈఓ వెంకటేశం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ తదితర పోటీలను నిర్వహించారు. విజేతలకు స్వాతంత్య్ర దినోత్సవం బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధిరాములు ఉన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతుల మహిళ సంఘాల ఏర్పాటు

చిన్నశంకరంపేట(మెదక్): ప్రత్యేక ప్రతిభావంతుల మహిళా సంఘాల ఏర్పాటు చేయనున్నట్లు నార్సింగి మహిళ సమైక్యా సీసీలు శంకర్, సుల్తానా తెలిపారు. బుధవారం నార్సింగిలో మహిళ సంఘాల గ్రామైక్య సంఘం, వీఓఏలకు నూతన మహిళ సంఘాల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేయాల్సిన విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు), వయో వృద్ధుల మహిళా సంఘం, కిశోర బాలికల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి రూ.15 వేల గ్రాంటు, బ్యాంకు రుణం అందించాలని సూచించారు. ఈనెల ఆఖరి వరకు నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ చేయాలన్నారు. నార్సింగి మహిళ సమైక్య మండల అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి నవనీత, కోశాధికారి ప్రవళిక పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

శివ్వంపేట(నర్సాపూర్): భారీ వర్షాలు నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కమలాద్రి అన్నారు. బుధవారం రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులు అతి భారీ వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశంలో ఉప తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ కిషన్, సిబ్బంది ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ కృష్ణ చెప్పారు. బుధవారం కౌడిపల్లి పెద్ద చెరువును ఆర్ఐ శ్రీహరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమదాకరంగా, నిండుగా ఉన్న చెరువు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లవద్దని సూచించారు. పాత ఇళ్లలో ఉండేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడులు

సెహగల్ ఫౌండేషన్ సీఈఓ అంజలి



ఇబ్రహీంపూర్‌లో పంటల లాభాలు వివరిస్తున్న అంజలి

చేగుంట(తూప్రాన్): డ్రమ్ సీడర్ పంటలతో అధిక దిగుబడులు వస్తాయని సెహగల్ ఫౌండేషన్ సీఈఓ అంజలి మకీజ అన్నారు. బుధవారం మండలంలోని ఫౌండేషన్ దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్‌లో మహిళా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రమ్ సీడర్ సాయంతో వేసే వరి పంటకు తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వస్తుందని, సాలు పద్ధతి నాటుతో కూడా దిగుబడులను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. మహిళ రైతులు వ్యవసాయం పట్ల ఎక్కువ అవగాహనతో పని చేయాలని, ఫౌండేషన్ ద్వార సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిధులు శృతిసింగ్, నీరజకుమార్, అవినాష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

టీఎల్ఎం ద్వారా సులభంగా బోధన

ఎంఈఓ బుచ్చనాయక్



శివ్వంపేట: ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ బుచ్చనాయక్

శివ్వంపేట(నర్సాపూర్): టీఎల్ఎం ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా సులభంగా బోధన ఉంటుందని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. బుధవారం చిన్న గొట్టిముక్కుల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళా నిర్వహించారు. టీఎల్ఎంను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేళాలో పాల్గొన్న 10 ఉత్తమమైన టీఎల్ఎంలను జిల్లా స్థాయికి పంపిస్తామన్నారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఇందుమతి, వేణుగోపాల్, సురేందర్, సునంద, టీం సభ్యులు పాల్గొన్నారు.

అల్లాదుర్గంలో మేళా ప్రారంభం

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో టీఎల్ఎం మేళాను ఎంఈఓ ధనుంజయ బుధవారం ప్రారంభించారు. ఉపాధ్యాయులు నిర్వహించిన మేళాను ఆయన పరిశీలించారు. ప్రతీ విద్యార్థికి సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు లక్ష్మణ్, రవికుమార్, రమేష్, నర్సింలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మండల స్థాయి టీఎల్ఎం మేళా

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక పాఠశాలల టీఎల్ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ బాలరాజు ప్రారంభించారు. వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లిష్, గణితం, సైన్స్‌లకు సంబంధించి తయారు చేసిన బోధనోపకరణలను ప్రదర్శించారు. ఉత్తమమైన వాటిని గుర్తించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సరోజ, లలితదేవి, ఎశేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

రేగోడ్(మెదక్): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎంఈఓ గుర్నాథ్ తెలిపారు. మండల కేంద్రమైన రేగోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి టీఎల్ఎం మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో రెండు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనోపకరణాలను తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రేగోడ్ కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల, గజవాడ కాంప్లెక్స్ హెచ్ఎం ప్రేమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కౌడిపల్లి : ఉత్తమ బోధనోపకరణలకు బహుమతులు అందచేస్తున్న ఎంపీఓ బాలరాజు



రేగోడ్ : మేళాను ప్రారంభిస్తున్న ఎంఈఓ గుర్నాథ్

జిల్లాస్థాయి టీఎల్ఎంమేళాకు విద్యార్థుల ఎంపిక

కొల్చారం(నర్సాపూర్): మండల వనరుల కేంద్రంలో బుధవారం ప్రైమరీ స్థాయి బోధన అభ్యాస, సామగ్రి మేళా నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ మేళాకు పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. అంతకు ముందు విద్యార్థులకు నైపుణ్యాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, కాంప్లెక్స్ సదనో ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి అంజయ్య పాల్గొన్నారు.

టీఎల్ఎం మేళా ప్రారంభం

రామాయంపేట(మెదక్): పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన బోధనోపకరణాల (టీఎల్ఎం) మేళాను ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. తహసీల్దార్ రజనీ కుమారి ఈ మేళాను సందర్శించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని ఆమె పేర్కొన్నారు. ఎంఈవో మాట్లాడుతూ మండల స్థాయిలో పది ప్రదర్శనలను ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.



టీఎల్ఎం ఎగ్జిబిట్లు పరిశీలిస్తున్న ఎంఈఓ

విద్యార్థుల్లో సృజనాత్మక పెంపొందించాలి: ఎంఈఓ

పాపన్నపేట(మెదక్): విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి టీఎల్ఎం మేళాలు ఉపయోగపడుతాయని ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో జరిగిన టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పరిశోధనాత్మకత పట్ల ఆసక్తి కలిగించాలని టీచర్లకు సూచించారు. మేళాకు ప్రాథమిక పాఠశాలల నుంచి 50, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి 128 ఎగ్జిబిట్లు వచ్చాయి. మండల స్థాయిలో ఎంపికైన వాటిని, జిల్లా స్థాయికి పంపుతామని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో పాపన్నపేట, కుర్తివాడ, కొత్తపల్లి కాంప్లెక్స్ హెచ్ఎంలు మహేశ్వర్, శ్రీనివాస్‌రావు, రాంకిషన్, సీఆర్పీ మహేశ్వరి, దత్తురెడ్డి, టీచర్లు పంతుల రాజు, బాలరాజు, నర్సింలు పాల్గొన్నారు.

వినూత్నంగా విద్యాబోధన

చిలప్‌చెడ్(నర్సాపూర్): టీఎల్ఎం (బోధనోపకరణాలు) వినియోగంతో ఉపాధ్యాయులకు బోధన సులభతరం అవడంతో పాటు, విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థమవుతాయని మండల విద్యాధికారి విఠల్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ప్రాథమిక పాఠశాలలో టీఎల్ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇలాంటి మేళాలను నిర్వహించడంతో ఉపాధ్యాయులు వినూత్నంగా బోధించడానికి వీలుంటుందని చెప్పారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో చిలప్‌చెడ్ కాంప్లెక్స్ హెచ్ఎం రమేష్, చండూర్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీవిష్ణు పాల్గొన్నారు.



మేళాలో ప్రదర్శనలు పరిశీలిస్తున్న ఎంఈఓ విఠల్

పుస్తక పఠనంతో విజ్ఞానం.. వికాసం

బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ లక్ష్మిప్రసాద్



లైబ్రేరియన్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ తదితరులు

నర్సాపూర్: విద్యార్థులు మంచి పుస్తకాలు, జర్నల్స్ చదవాలని, వాటితో మంచి విద్యతో పాటు మంచి ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ లక్ష్మిప్రసాద్ చెప్పారు. బుధవారం కళాశాలలో లైబ్రేరియన్ల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ ప్రతిభ పాటవాలను ఆయన వివరించారు. తాము ఎంచుకున్న రంగంలో రాణించాలంటే పుస్తక పఠనం మంచి మార్గమని చెప్పారు. లైబ్రేరియన్ మల్లికార్జున్ మాట్లాడుతూ తమ లైబ్రరీలో విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు అందచేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ బాపిరాజు, ఏఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రంగనాథన్, శ్రీవిష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు బీవీ రాజు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సఖీ కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ

మెదక్ కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని సఖీ సెంటర్‌లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సఖీ సెంటర్‌లో ఆశ్రయం పొందుతున్న బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్యం, చదువు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సుభవల్లి తదితరులు పాల్గొన్నారు.

దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలి

తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్



సమీక్ష నిర్వహిస్తున్న డీఎస్పీ నరేందర్‌గౌడ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులది కీలకపాత్ర అని, పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన కేసుల దర్యాప్తు త్వరగా పూర్తి చేయాలని తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్ తెలిపారు. బుధవారం చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతలు ముఖ్యమన్నారు. ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని చెప్పారు. రాత్రిపూట గస్తీ తిరగాలని అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని కోరారు. కేసుల దర్యాప్తు త్వరగా పూర్తిచేయాలన్నారు. కాగా, నషాముక్త్ భారత్‌లో భాగంగా చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పోలీసులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీఐ జాన్‌రెడ్డి, ఎస్ఐ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సుంకాలను రద్దు చేయాలి

సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన

మెదక్ కలెక్టరేట్: భారత్‌పై అమెరికా విధించిన సుంకాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కడారి నర్సమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరో సామ్రాజ్యవాద పాలనకు దేశంలో అవకాశం కల్పిస్తుందని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం వెంటనే అమెరికా, ఇంగ్లాండ్ ఒప్పందం నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఒప్పందాలు జాతీయ ప్రయోజనాలకు ప్రమాధకరమని అన్నారు. వ్యవసాయ రంగాన్ని, ఆహార ధాన్యాల ఉత్పత్తిని, పాడి రంగాన్ని దెబ్బతీసే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం, చౌక దిగుమతులను వెనక్కి తీసుకోవాలని కోరారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, నాయకులు అజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో బుధవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకొని భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. బస్టాండ్, తదితర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, నార్కోటిక్ డాగ్‌ల ద్వారా తనిఖీలు చేపట్టామని ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపారు.

డాగ్స్, బాంబ్‌స్క్వాడ్‌తో తనిఖీలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్‌తోపాటు పరిసరాలు, దుకాణాలలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఎస్ఐ రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం డాగ్స్, బాంబ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేశారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల లక్ష్యమన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ఎస్ఐ శంకర్



కౌడిపల్లి: వెల్మకన్నలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అల్లాదుర్గం(మెదక్): మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ శంకర్ అన్నారు. బుధవారం అల్లాదుర్గం జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్‌కు బానిసలై ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దీంతో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు

మత్తు జోలికి వెళ్లొద్దు

పాపన్నపేట(మెదక్): యువత మత్తు జోలికి వెళ్లొద్దని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం జూనియర్ కళాశాలలో నషాముక్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు చూడొద్దన్నారు. డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాల ఊబిలో చిక్కుకోవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయించే వారు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింలు, లెక్చరర్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

చిన్నశంకరంపేట(మెదక్): డ్రగ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు కృషి చేయాలని ఎస్ఐ నారాయణగౌడ్ కోరారు. బుధవారం చిన్నశంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ వంతుగా మీరు డ్రగ్స్‌కు దూరంగా ఉండటంతో పాటు ఇతరులను దూరంగా ఉండేలా చూడాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులతో మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శశిధర్ పాల్గొన్నారు.



పాపన్నపేట: అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



పెద్దశంకరంపేట: ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

వెల్దుర్తిలో..

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి పట్టణంలోని శ్రీ రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కుకునూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం నషా ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు, మద్యం , పొగాకు వంటి వ్యసనాల వల్ల కలిగే అనర్థాలు, శారీరక, సామాజిక నష్టాల గురించి ఎస్ఐ రాజు వివరించారు. అనంతరం నషా ముక్త్ భారత్ వ్యసనం రహిత జీవనంపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట(మెదక్): యువతీయువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ షాకీర్‌అలీ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామకార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీఓ జాకీర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గం: అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్న ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా డ్రగ్స్, ఇతర మత్తుపదార్థాలు వాడవద్దని ఎవరైనా అమ్మినా, కొన్నా సమాచారం ఇవ్వాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరోజ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

మనోహరాబాద్(తూప్రాన్): భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు విద్యుత్ పరికరాలు, వైర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని కాళ్లకల్ విద్యుత్ ఏఈ రాజ్‌కుమార్ ప్రజలను కోరారు. విద్యుత్ స్తంభాలు, వైర్ల పరిసరాలలో ఉండవద్దని, అత్యవసరం ఉంటేనే ఇంటి నుంచి బయటకు రావాలని కోరారు. వర్షాల వల్ల విద్యుత్ ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు.

◆ **సొంత నిధులతో స్తంభాల ఏర్పాటు**

నర్సాపూర్: తన వార్డులో అంధకారం తొలగించాలన్న ఉద్దేశంతో మాజీ కౌన్సిలర్ లత తన సొంత నిధులతో కరెంటు స్తంభాలకు లైట్లు బిగించారు. బుధవారం వార్డులోని పలు చోట్ల స్తంభాలు ఏర్పాటు చేయించి వాటికి లైట్లు బిగించే పనులు చేపట్టారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు చెప్పినా వారు స్పందించ లేదన్నారు.

◆ **మట్టి తరలింపునకు సహకరించాలి**

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అవసరమైన మట్టి తరలింపునకు ఇరిగేషన్ అధికారులు సహకరించాలని కోరుతూ చిన్నశంకరంపేట డివిజన్ డీఈ శ్రీనివాస్‌రెడ్డికి నార్సింగి మండల కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరియాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజేష్ ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి డీఈని కలిశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాకి మట్టి తరలింపును ఇరిగేషన మండల అధికారులు అడ్డగించకుండా సహకరించాలని కోరారు. అనంతరం నార్సింగి తహసీల్దార్ గ్రేసిబాయిని కలిసి వినతి పత్రం అందించారు.

◆ **తాత్కాలిక పద్ధతిన లెక్చరర్ల నియామకం**

కొల్చారం (నర్సాపూర్): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను తాత్కాలిక పద్ధతి మహిళా లెక్చరర్ల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సత్యకుమారి తెలిపారు. గణితం, ఇంగ్లిష్, రసాయన శాస్త్రం విభాగాలు ఒక్కో పోస్టు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు బీఎడ్‌తో పాటు సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసి ఉండాలన్నారు. పై అర్హత గల అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

◆ **మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలి**

చేగుంట(తూప్రాన్): మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని ఐకేపీ ఏపీఎం దుర్గాప్రసాద్ అన్నారు. చేగుంట ఐకేపీ కార్యాలయంలో బుధవారం గ్రామైక్య సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కిషోర బాలికలు, వికలాంగులు, వయోవృద్ధులతో సంఘాలను ఏర్పాటు చేయించాలని సూచించారు. డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి పదోతరగతి ఇంటర్ పరీక్షలు రాయించాలని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు అంజ్య, రామస్వామి, స్వామి, శ్వేత పాల్గొన్నారు.

◆ **తడిపొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన**

నర్సాపూర్: తడి పొడి చెత్తపై మున్సిపల్ కమిషనర్ శ్రీరాంచరణ్‌రెడ్డి పట్టణంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ సిబ్బందికి ఇవ్వాలని, చెత్త ద్వారా ఉపయోగకర వస్తువుల తయారీని వివరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో అనర్థాలను వివరించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, అధికారులు శ్రీకాంత్, పాఠశాల హెడ్మాష్టరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **నల్లపోచమ్మదేవిని దర్శించుకున్న మదన్‌రెడ్డి**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి శ్రీనల్లపోచమ్మదేవిని బుధవారం మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మదన్‌రెడ్డికి గుండెకు సంబంధించి శస్త్రచికిత్స జరగడంతో గత ఆరునెలలుగా స్వగ్రామం కౌడిపల్లికి రాలేదు. అనతరం తునికి నల్లపోచమ్మదేవి ఆలయం, కౌడిపల్లి శ్రీ అభయసీతారామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

◆ **మాజీ ఎమ్మెల్యే పరామర్శ**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి మాజీ సర్పంచ్ బందెల జ్యోతిప్రభాకర్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మారెడ్డి పరామర్శించారు. మూడు రోజుల క్రితం ప్రభాకర్ తల్లి మృతి చెందిన విషయం తెలుసుకుని వారిని ఓదార్చారు. అలాగే బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సురేష్ తల్లి చనిపోయిన విషయం తెలుసుకున్న పద్మారెడ్డి వారి ఇంటికెళ్లి పరామర్శించారు. ఆమె వెంట మాజీ జెడ్పీవైస్ చైర్మన్ లావణ్యారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

◆ **యూరియా పాట్లు**

కొల్చారం(నర్సాపూర్): డిమాండ్‌కు అనుగుణంగా సకాలంలో యూరియా సరఫరా కాకపోవడం, వచ్చిన గంటలోపే అమ్ముడైపోతుంది. చిన్నఘనాపూర్, రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 560 యూరియా బస్తాలు వచ్చాయి. సమాచారం అందిన వెంటనే రైతులు పెద్ద ఎత్తున సహకార సంఘాలకు తరలివస్తున్నారు. ఆధార్ కార్డుకు రెండు బస్తాల చొప్పున అందజేశారు.

◆ **15న రక్తదాన శిబిరం**

నర్సాపూర్: తన భర్త దివంగత వాకిటి లక్ష్మారెడ్డి స్మారకార్థం ఈనెల 15న నర్సాపూర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే సునీతారెడ్డి చెప్పారు. లక్ష్మారెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నర్సాపూర్‌లోని చాముండేశ్వరీ ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. శిబిరంలో లక్ష్మారెడ్డి అభిమానులు అధిక సంఖ్యంలో పాల్గొని రక్తదానం చేయాలని ఆమె కోరారు.